BHARATH SAMACHAR DIGITAL

10, ఫిబ్రవరి 2026, మంగళవారం

భారత్ సమాచార్

నర్సాపూర్ అర్బన్ పార్కులో జపాన్ టీమ్



భారత్ సమాచార్, మెదక్ జిల్లా: నర్సాపూర్ అర్బన్ పార్క్ ను జపాన్ టీమ్ సందర్శించింది. దీంట్లో భాగంగా జపాన్‌కు చెందిన JICA team మెంబర్స్ Ms. Shimojo Hitomi, డిప్యూటీ అసిస్టెంట్ డైరెక్టర్ సిద్ధార్థ్ నర్సాపూర్ పట్టణంలో అటవీ పునరుద్ధరణ కోసం జరిగిన వివిధ పనులను పరిశీలించారు. ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల సర్కిల్ సిఎఫ్ అర్పణ, మెదక్ డీఎఫ్‌వో జోజి తెలంగాణలో అటవీశాఖ చేపట్టిన పనుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ దివ్య, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సిద్దిరాం సింగ్, సెక్షన్ ఆఫీసర్ సాయిరాం, బీట్ ఆఫీసర్ గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar